UNIVERSAL
LIBRARY
OU_204597
UNIVERSAL
LIBRARY

# నాయకమణి

★

పార్వతి

★

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T. 81·6 Accession No. GT. 567

Author పాంర్ల్యజ.

Title నాం.పు వుల్కీ. 1955

This book should be returned on or before the date last marked below.

మొదటికూర్పు: 1200

Mohan Printing Works,
Kamsali Street
Nellore.

# నాయకమణి

ప్రవహించునే సీమ భాగీరథీసింధు
గౌతమీ కృష్ణవేణీ తపతులు
వసియించె నేభువి వాల్మీకి భృగు పరా
శర శుక వ్యాస వాచంయమి తతి

పాలించిరే భూమి భరత దిలీప స
గర కార్తవీర్య రాఘవ నృపతులు
బోధించి రేనాట బుద్ధ మహావీర
శంకర రామానుజ మతగురులు

అట్టి విశ్వవిఖ్యాతిమై నలరు గర్మ
భూమి పెక్కు భాషలచే విభూషిత యయి;
అందు లెస్సైనయదియు సొంపైన యది త్రి
తీపు పరిసంఖ్యమైనది తెలుఁగు నాడు.

ఆజిం గెల్వనశక్తుఁడై, రిపుఁడరణ్యంబందు నిద్రించు మా
భూజానీంద్రుఁ బ్రతాపరుద్రుఁ జెఱఁగొంపోవంగ వెన్నాడి మా
యాజాలంబుననే విముక్తునిగఁ జేయం బూని గెల్పొందె నే
పూజాఖ్యుండతఁ డాంధ్ర మాతృవిలసత్పుత్రాగ్రగణ్యుండ కా.

అతిదృప్యత్కరవాల పాటిత తురుష్కానేక సంఖ్యాకుండూ
ర్జిత సామ్రాజ్యయశో విభూషితుఁడు మహాశ్రీకృష్ణరాయుండు పూ
జ్యతఁగాంచంగఁ గతంబెవండతఁడు తిమ్మామాత్యుఁడాం
ధ్రావనీ
సుతకోట్యర్చితుఁడౌ బృహస్పతియటంచుం గీర్తిఁబొందె
సన్మహిత.

మహానీంద్రోక్త పురాన్నృపాల చరితాత్మకప్రదీప్తార్యవే
దానేకోత్తమ శాస్త్ర బోధిత పురాణాష్టాదశస్తుత్యహిం
దూనామాద్భుత భవ్యసన్మతము వోఁద్రాక్కం
బ్రయత్నించుమ్లే
చ్ఛానీకాధిక గర్వహారి యగు రాయల్ తెల్గుతేఁడౌఁగదా

అష్టదిగ్గజ బిరుదాన్విత కవులఁబో
షించిన యట్టి రసి:వతంసుఁ
డరిరాజ జీవాని లాహుతిఁగొను కృపా
ణభుజంగ యుతుఁడౌ రణప్రియుండు
యవనులచే నంతమయ్యెడు హిందూమ
తమును బ్రోచిన మహోద్ధారకుండు
ధర్మరాజునకు నీతఁడు రాజనీతిలో
నెన యనఁదగ్గ పాలన చతురుఁడు
ఆంధ్రభూమీశ కోటిలో నగ్రగణ్యుఁ
డితఁడె సో యంచు జనులచే నుతులుగొనిన
రాజచంద్రుఁడు శ్రీకృష్ణరాయ విభుఁడు
నిండు కొల్వున నొక్కనాడుండు నెడఁ.

"తనరు మధురాపురము రాజధానిగాఁగఁ
బాండ్య రాజ్యముఁ బాలింప వలయు ప్రభుఁడ
నేను" "నే" నని కలహించు నృపతనూజు
లేపురందున నొక్కరుఁ డేకతంబ.

చేరఁ జనుదెంచి రాయల
వారికి వినయంబు దోఁపఁ బ్రణతి నొనర్చెన్
భూరమణుండును నుచితపు
గౌరవమును వానియెడలఁ గానంబఱచెన్.

అట్లు సన్మానించి యాసీనుఁడై యున్న
వానిని సౌజన్యభావము తన
మాటలఁ దేటగా, "మధురాధిపా, భవ
ద్రాజ్య సర్వస్వంబు రక్షితంబె?
రాజ్యపాలన పరిరక్షణాదుల యందు
నతి జాగరూకుండ వగుదు వొక్కొ?
ఏనికి సముచితం బైనట్టి పరివార
మేలేక నీరాక కేమి కతము?

'పాండ్యరాజ్యాపహృతికెట్లు వలనగు' నని
వీరశేఖర చోళుండు వేచియుండు
నంచు మున్నేము వినియుంటి మతని వలన
బాధలుండవుగద?" యనఁ బాండ్యనృపతి.

ఆంధ్ర భోజుఁడు సేయు మర్యాదఁ దలఁచి
తనకునుం దన నల్వురు ననుజులకును
గూళ చోళుని వలని కష్టాలఁ దలఁచి
యెడఁద మోహపఖేదంబులు పొడము ననియె.

"ఆంధ్ర రాజేంద్ర, మా యన్నదమ్ముల కైన
మత్యంబు మీవిన్న మాడ్కిఁ జెలఁగు
చుండ, భేదోపాయ మొనరించి వీరశే
ఖరచోళుఁ డొక్కరొక్కరుఁగఁగా, ర
ణము నందు విజితులంగాఁ జేసి కిడను న
ల్వురఁ జెఱవెట్టె నొక్కరుఁడ నేను
వాని బారికిఁ దప్పి వచ్చితి దేవర
వారికి విన్నవింపంగ నాయ

వస్థ" ననవిని రాయ "లవ్వాని భేద
తంత్ర మెబ్భంగి సాగె నత్యంత ధీవి
శాలురై మించు పాండ్య భూపాలురకడ"
ననినఁ జంద్రశేఖర పాండ్యుఁడనియె నిట్లు.

"దేవా, దేవర వారెఱుంగుదురు గాదే మాపితరా బూజ్యుఁడౌ
నావీరాగ్రణి మూంవురింతులను బెండ్లాడెఁగా బ్రభూ, భిన్నవ
ర్ణావిఖ్యాతలు వారు మూవురును మాయమ్మల్, తదీయత్రయీ
భావంబేర్పడకుండ భ్రాతలము సద్భావంబుతో నుండఁగా.

"మాతృ కులభేదమదియె దా నూతగఁగొని
వీరశేఖరుఁడును మమ్ము వేఱువఱచెఁ
గర్మ సంపోషహేతులము గాన మేము
వేఱుపడితిమి వగచు చున్నారమిపుడు."

అని పొంగి వచ్చు ఖేదం
బును ధీరంబైన డెందపుంబేటికలో
నన డాఁచియును శిరఃకం
పన మాత్రనఁ గొంతవట్టు బయలువఱచినన్.

వానిని నెగులునఁ బొగిలెడు
వానిని గతరాజ్యుఁడైన వానిని శరణున్
వానిని శ్రీకృష్ణోర్వ
జాని కనికరము ముఖాంబు జంబునఁ దోఁపన్.

చూచి "యెంతటి దుష్కృత్య మాచరించె
నతఁడు మీవలె సామంతుఁడగుట మఱచె
నేమొ" యని కన్నుదోయి కెంపెక్క మంత్రి
సత్తముండగు తిమ్మరుసయ్యఁ జూచి,

"ఓవనజాసనాన్వయ మహోదధి పూర్ణశశీ, 'వినాశకా
లేవిపరీత బుద్ధి' యను లీల ఖలుండతఁడట్లు క్రొవ్వి పాం
డ్యావని నక్రమంబుగను నాక్రమణం బొనరించెఁగాక మే
మీ వెడఁగుం బనుల్ విని సహించిన లోకము మమ్ము నవ్వదే?"

అని తన యప్పాజీపయిఁ
దనకుఁ గల వినయ విధేయతలు సభ్యుల కె
ల్లను దెలియఁగఁ గర్తవ్యం
బునడుగ నమ్మంత్రి నుడివె స్ఫుటముగు ఫణితిన్.

"శాసన భూసురావన యశస్సముపంచిత దాన భోగ సం
త్రాస జనార్తి వారణలు గాడ్పుర, యే నృపునందుఁ గల్గువాఁ
డే, సతతంబు సేవ్యుఁడగు నిప్పుడు వీనికిఁ దోడుపాటు సం
త్రాస జనార్తి వారణగదా యగుఁ గావునఁ దోడ్పడందగున్.

"శ్రుతమున శ్రోత్రం బమరును
వితరణమున నొప్పుఁ బాణి వెలయుం గరుణా
యుతమతిఁ బరోపకృతి చే
నతిశయముగ మేను బుధుల కమల గుణమణీ.

"న్యాయమార్గము నొకింతయును దప్పక ధాత్రిఁ
బాలించి నరపతి పడయు ముక్తి
లోకానురాగానఁ జేకూరును ధనంబు
ధనసంచయంబున ధర్మమమరు
ధర్మవర్తనమునఁ దానె వలచుఁ గీర్తి
కానఁ గీర్తికి జీవగఱ్ఱ సత్ప్ర
జాపాలనము; మఱి శక్తుఁడయ్యు నెఱుక
గలిగియు నన్యు లన్యులకు హింస

నొనరుచునపుడు చూచుచు నూరకున్న
నతఁడు హింసకుఁ డేగెడు గతికి నేగుఁ
గానఁ బాండ్యుని పీడంగఁ గాదు మనకు
నెంత లాపద లేర్పడు నేని నధిప.

"ప్రారబ్ధాధిక పుణ్యకర్మమున సంప్రాప్తించు నర్థంబులన్
ధీరత్వంబున నాప్తమిత్రులకు నెందే వచ్చు కష్టంబులన్
బాఱంద్రోలుటకై వ్యయించి సుకృత వ్యాపారముల్ జేయువాఁ
డే, రాట్చంద్ర, వ్యయంబు చేసికొన కార్జించుట్ జుమీం
పుణ్యముల్.

"నరపతి, చోళుచర్య యిటు నైతిక దృష్టినె గాక రాజకీ
యరుచిర దృష్టినైనను సుమార్గము గానిది; నేఁడు పాండ్యరా
జ్యరమను గెల్చి విస్తృతబ లాన్వితుఁడైన యతండు రేపు కా
వరమున మిమ్ము నాంధ్ర జన పాలునిఁ బెద్దగ లెక్కసేయునే?

"చోళుని రాజ్యకాంక్ష రిపుసూదన, యింత నణంగె నంటకున్
వీలగు బెట్టు లాంధ్ర పృథివీస్థలిపైఁ దన జైత్రయాత్రకున్
మేలగు నాంది పాండ్య ధరణిన్ గపటంబున నాచికొంటయా
జాలము సేయఁగాఁ దగదు చయ్యఁ బ్రతిక్రియ సేయఁగాఁదగున్.

"ఏతదర్థము వేగమ యాతనిపయిఁ
బాడిగా దెత్తికోల్ రాయబారమంపి
సామమార్గము చేతఁ దంజపతిఁ దొల్త
నీకొనం జేయ యత్నించుటే హితంబు.

"అది పొసఁగంగ నేర కతఁడట్టులె గర్వము తోడ నుండెనే
బదపడి సల్పఁగాఁ దగు నుపాయము దండము; కాన మీరలి
య్యదనున వాని పూనిక్కి నరయందగుఁ బాండ్యవసుంధరన్ జగ
ద్విదితము గాఁగఁ బాండ్యులకు వేగ నొసంగునొ యాజిఁ
గోరునో.

"వీరశేఖర-చోళుండు గౌరవముగఁ
బాండ్యవసుమతిన్ బాండ్య భూపాల హస్త
ముల నిడినయెడ్ల యానిచోఁ గలవ నాంధ్ర
సేన శౌర్యముఁ జవి గొనియైన నొసఁగు."

అను నుపదేశము సభకున్
విన వేడుకయయ్యెఁ బాండ్య పృథ్వీపతి దు
ర్దిన సమున్మూర్ఛిత మానస
వనజమునకుఁ దోఁచె బాల భానూదయమై.

జనపతి యంతటన్ సచివజాలము నందున రామబారమ
త్యనుపమయుక్తి సల్పఁగల యాతని నొక్కనిఁ జోళభూమి పా
లునికడ కంపె నన్నిఖిల లోకవిభూషితుఁ గృష్ణు ధర్మజుం
డనువగు సంధికై గజపురాధిపుఁ జేరఁగఁ బంపినట్లుగన్.

అనిపిన నాతండొక శుభ
దినమునఁ బయనంబుఁగట్టి దినకతిపయముల్
సనునంతలోనఁ జేరం
జనెఁ దంజావూరుఁ జోళ సామంతుపురిన్.

చేరి మఱుప్రొద్దునక్ వీరశేఖరుండు
నిండు సభఁ గొలువుదీరిచి యుండునపుడుఁ
దానునుం బోవఁ జోళుండు వాని కర్హ
గౌరవముఁ జూపి సేమముల్ కలయ నడిగె.

"తా రేదో కార్యము చేఁ
బ్రేరేపింపఁబడి మాపురికి నిట్టుల నే
తేరితిరిగాక యూరక
రా రెట్టులను మిమ్ముఁబోలు ప్రజ్ఞావంతుల్.

"తమ చనుదెంచినట్టి పని తత్త్వమదెట్టిదొ తాము మాకు వే
గను వినిపించుటొప్పు" నని క్ష్మాపతి వల్కఁగ నాంధ్ర
మంత్రియుక్

ప్రముదిత మానసుండయి సభాసదు లందఱు నెచ్చరించు చం
దమున నయొక్కతూరి గని నైజగభీరత తోని కిట్లనుక్.

"అవధారు రాజేంద్ర, ఆంధ్ర సమ్రాట్టు శ్రీ
కృష్ణరాయలు తమ క్షేమవార్త
లడిగి నన్నంపు కార్యంబు పాండ్యుల రాజ్య
మును మీరు బలవంతముగ నధీన
మొనరిచికొంట మా కొప్పిదంబుగఁ దోఁచ
కుండుటయె గాక నోగ్య రాని
తప్పిదంబుగఁ దోఁచె ధరణిపు లిట్లక్రమ
ముమునకు నొడి గట్టఁ గ్రమముఁదప్పి

ప్రజలుఁ జరియింపరా? దీని భావమందు
యోచనంజేసి, పాండ్యుల కొసఁగి వారి
పైతృకంబగు మధురోర్వి, మైత్రి నెఱపుఁ
డాంధ్రరాజ్యముతో, దీననగు శుభంబు."

అని వచియించినన్ విని "మహత్తరమై తగు పాడి యిద్దియం" బనుకొనువారు "రాజ్యము పరాక్రమవంతుల సొత్తులెండటం" బనుకొనువారు "పాండ్యధర నాంధ్రుల కింతయు నీనితత్ఫలం" బనుకొనువారు వైరి సభనందఱు నన్ని విభిన్న రీతులన్.

అంతటఁ జోళనృపాలుఁడు
స్వాంతంబున నేమి యేమి భావించెనో, ఒ
క్కింత తడ వూరకుండి య
నంతర మిటులనియెఁ దన మనము బయలు పడన్.

"పాండ్య పార్థివ పరస్పర కలహంబుల
దేశ మరాజక స్థితికి వచ్చి
ప్రజలు సహింపఁగ రాని ఘోరములగు
నిడుమ లనేకముల్ గుడిచి కుడిచి

రాజులుండియు నీ యరాజకం బేలొకో
యీగతి దప్పుట యెన్నఁడొకో
యనుచు వేదేవుల కభివందనంబుల
సలుపు చుండఁగ మేము జాలిఁ బూని

యవనిఁ బాలింపఁ బాండ్యు లనర్హులగుట
భావమందునఁ దలపోసి వారిప్రజల
సౌఖ్య మాసించి పోరాట సలిపి శాంతి
నెఱపు టక్రమంబగునఁటే వరమనీషి.

"ఈ వృత్తాంతంబును మీ
భూవల్లభుఁ డెఱుఁగ లేక పోయెనొ, లేదే
భావంబందునఁ గొండొక
భావన శ్రీకృష్ణభూమి పతికిం గలదో.

"మీరె తెలియంగ నోపుదు
రారాయల యింగితంబు నట్లగుటఁ గదా
యీ రాయబారమునకై
మీరాకయు పొసఁగె నాంధ్ర మేదిని దివిజా."

అనవిని దూత చోళవసుధాధిపుఁగాంచి వచించె, "రాజ, ఆంధ్రనృపుఁ డెఱుంగు సర్వమును రాయల కొండొక పెద్దయేని భావస హృదయంబునం బడదు, వారిమదిం దెలుపంగలాఁడ నేనును, వినఁజెల్లు మీరలు, వినుండు వచింతును తేనిడెందముఁ.

"పాండవ పంచకంబువలెఁ బాండ్యసహోదర పంచకంబు తాముండిన యప్డు, వారిపయి నొప్పమిఁ బూని విభేద తంత్ర వేదండముచేత మైత్రియను దామరతూటిఁ బెకల్చి రాజ్యము ద్దండత నాక్రమించుటిది తంజపురీశుని నేర మారయుఁ.

"ఐనను దానొనర్చినది యక్రమమంచు గ్రహించి చోళభూ
జానియు నక్రమాక్రమితి సర్వముఁ బాండ్యుల కిచ్చినన్ శివం
బీనిఁగొదన్ రణంబున నహీన పరాక్రము లాంధ్ర వీరులే
కోనొనరింతు రంతవఱకున్ జననేల నొసంగుఁ డింతటన్"

అనుటయు నించుకంత తడవాజగతీధవుఁ డట్టె చూచి, బల్మిని దనకొన్నయట్టిదగు మేదిని, స్వీయ వసుంధరన్ మనంబునఁ దలపోసి యిట్టఘన భూపతినై పొగడొందునట్టి నన్ జెనకఁగ నెవ్వఁడోపునను జింతనచేఁ గడుఁగర్వితుఁడై యనున్.

"మీ పార్థివుండిట్లు మిషవెట్టి యెత్తిరాఁ
దలఁచెను గాఁబోలుఁ దగవు మాలి
కయ్యంబునకు మేము కాలుద్రవ్వము, చివ్వ
తప్పనిచోఁ జేయు తలఁపె గాని
మధురరాజ్యంబును మఱలఁ బాండ్యుల కరం
బుల నిడి కల్లోల ములకుఁ దావుఁ
గల్పింపనేరము గాన సంగ్రామ మొ
నర్పుటో, లేనిచో న్యాయమరసి

తంజపురి యొడయని సేఁత తప్పు గాద
టంచు గ్రహియించి యాజి ముగించు కొనుటో
ఏది యుక్తతరమొ దాని నెఱిఁగి తెలుఁగు
దొరయె నిర్ణయించుంగాక తోఁచు పోల్కి."

అన సందేశహరుండును
విని వాక్రుచ్చెను "తెలుంగు విభుఁడిదివఱకే
తన నిశ్చయముం జాటెను
జననాయక, కదనమే నిజం బిరువురకున్.

"కావున భండనంబునకుఁగాఁ జతురంగ బలంబుతోడనో
భూవర, మీరు సిద్ధపడఁ బోలును, నేనును బోయివత్తు, నా
భావము సంధి భగ్నమగు పట్టున ఖేదము నొందెనైన మా
భూవిభు పంపొనర్చితినిఁబో యని కొంత ముదంబుఁ జెందెదన్".

అనుచు లేచెడి నయ్యమాత్యునిని గాంచి
వీరశేఖర చోళుఁడా వేళఁ దనదు
కొలువు పాలించి యాతనిఁ గొంతదవ్వు
సాగనంపఁగఁ దగినట్టి జనులఁ బంచె.

ఇది రాజ్యాపహారణము

# నాయకమణి

ఇట్లు వీడ్కొని నిజపురి కరుగు కర్మ
సచివుఁడొక కొన్ని పయనముల్ సలిపి విజయ
నగరమును జేరి తనరాక నగరిపతికి
విన్నవించుటకై యొక భృత్యు నంపె.

ఆంధ్రభోజుఁడప్పల్కుల నాలకించి
వాని పోయిన కార్య మెట్లైనదో య
టంచుఁ దహతహపడు హృదయంబుతోడ
వేగ రావించెను సచివ వితతి నపుడె.

అట్లు వచ్చిన మంత్రుల నర్హపీఠ
ములను గూర్చుండ నియమించి భూమిభర్త
చౌత్య మొనరించినట్టి యమాత్యు నాద
రించి, "మాకు సర్వము వివరింపుఁ" డనిన.

ఆతఁడు పల్కె, "రాజ, సచివాగ్రణి, సోదరమంత్రులార, మీ
చేత ననుజ్ఞఁ గైకొనియు చేరితిఁ దండపురంబు తద్ధరా
నేత సభన్ వచించితిని 'నీతియుఁ జేమ మాధురోర్వినిట్లు మీ
భూతలమందుఁ జేర్చుకొను పూన్కి-?' యటంచు మహా
మృదూక్తులన్.

"అనిన నాతఁడు నామాట లాలకించి
'పాండ్య రాట్కుటుంబపు వైర భావమునను
వారి రాజ్య మరాజకత్వమున నుండ
నణఁచి శాంతిని నెలపిన నదియుఁ దప్పొ'.

"అనిన నాక్షణము సేసి యంటి 'నేటి
కిట్లు సాకులు వెట్ట నా యేలికలకుఁ
బగకుఁ గారణమైనట్టి వాఁడ వీవు
కావొ' యని, అంత నాతఁ డిక్కరణిఁబల్కె.

"మీ పార్థివుం డిట్లు మిష వెట్టి యెత్తిరాఁ
దలఁచెను గాఁబోలుఁ దగవుమాలి
కయ్యంబునకు మేము కాలుద్రవ్వము చివ్వ
తప్పనిచోఁ జేయు తలఁపె గాని
మధుర రాజ్యంబును మఱలఁ బాండ్యుల కరం
బులనిడి కల్లోలములకుఁ దావుఁ
గల్పింప నేరము గాన సంగ్రామ మొ
నర్చుటో, లేనిచో న్యాయమరసి
తంజపురి యొడయని సేఁత తప్పుగాద
టంచు గ్రహియించి యాజి ముగించుకొనుటో
ఏది యుక్తతరమొ దాని నెఱిఁగి తెలుఁగు
దొరయె నిర్ణయించుంగాక తోఁచు పోల్కి.'

"అన నే నుడివితి నతనికి
'జననాయక, కదనమే నిజంబగు నీకుఁ గా
వున మీరును మీ బలముల
నన్నిక్రై చేకూర్చుకొనుఁ డనాలస్యముగన్'

"అని సభన్ వీడి వచ్చితి నధిప, నేను
నతఁడు చోళుఁడు రాజ్యమదాంధుఁడౌట
భగ్నమయ్యెను నా రాయబారమట్లు
ఖండనము తప్ప మార్గ మొండుండ దిపుడు."

అనవిని కృష్ణరాయఁడు మహోగ్రహ భీషణమూర్తియై వచించెను "వినినారుగా యిపుడు చెప్పిన మాటలు,నిన్న మొన్న మా తెనుఁగుల బాపుటా యెదుట దీనతఁ జేతులు మోడ్చి మోకరిల్లిన యతఁ డొక్క వీరుని వలెన్ నటియించుట నేమనన్వలెన్.

"పాండ్యరాజ్యము నాక్రమింపంగ నే, య
తండు-నీచుఁడు, తానొక దండినుగఁడు
గాఁగ భావించి యెంతటి గర్వసహిత
వచనములఁ బల్కె నించుకే భయము లేక.

"అది కడుఁ దేటగాఁ దెలియనయ్యెనుగావునఁ జోళరాజుపైన్
గదనము సేయఁబంపుదము నాగమనాయక దండనాథునిన్
మదగజ వాజి సైనిక గణంబులతో నిది లెస్సయంచు నా
హృదయమునన్ దలంచెద నిఁకే పెఱవాఁడును జాలఁ
డియ్యెడన్."

అంచు రాయలు పచియింప నయ్యమాత్య
తతియు నాగమ నాయకు దర్పి మెఱిఁగి
యున్నవారౌటఁ "జోళుని యుక్కడంప
నాతనికె చెల్లు నెంతయు" నని నుడివిరి.

నుడివిన భూపుంగవును మదిఁ
బొడమెడు సంభ్రమముఁ గోపమును బెనఁగొని దం
దడివెట్టఁ బిల్వఁబంచెన్
గడు మగఁటిమి నెఱపఁజాలు నాగమనీనిన్.

అతఁడట్లాంధ్ర వసుంధరారమణుచే నాహూతుఁడై తత్సభా
గతుఁడై నమ్రత మ్రొక్కి నిల్వఁగని, భూకాంతుండు
"నోవాహినీ
పతి, పూర్వోత్తరపశ్చిమావనుల నీబాహాసిచే మున్ జయిం
చితివా, దక్షిణదండయాత్ర సలుపన్ సిద్ధించె నీనాటికిన్.

"మనపంపిన సందేశం
బున కచ్చోళుండు మిగులఁ బొగరెక్కెను గా
వునఁగాదె తిరస్కారం
బొనరిచెఁ బ్రతిఫలముఁ బొందుటొప్పు నతనికిన్.

"కావున్ నాగమనాయకా, రిపుమహా గర్వాంధకారంబు నీ
నానాశస్త్ర దినాధినాథకర సంతానంబుచే మాన్చి స
న్మానింపన్ వలెఁ జంద్రశేఖరునిఁ బాండ్యక్ష్మాపతిన్ జేసి, లే
దే నాంధ్రావని కెల్ల లజ్జయగుఁ గాదే నీవ యోజింపుమీ".

అనిన నాతఁడు "దేవరయాజ్ఞ నెద
లన్ ధరించి మీకనుసన్నలన్ మెలఁగుట
కన్న నస్మదాదుల కేమి కావలయును
ఐహికాముష్మిక సుఖంబు లంద కలవు."

అని యొక్కఁడు విశ్వాసం
బు నరేంద్రుని పయిని జూపు పొంకెఁ బలికిన్
జనిత ప్రమదుండయి య
జ్జనపతి సేనాపతిన్ ప్రశంస యొనర్చెన్.

నాగమనాయఁడట్లు నరనాథుని మన్ననలంది తద్రణో
ద్యోగము నిర్వహింపఁ దనతోఁడఁ గడుంగడుఁ గూర్చు వాహిని
భాగము చేసియాజ్ఞఁ గొని పాండ్యుఁడు తోనడువంగఁ జోళభూ
భాగముపైకిఁ బోవ రిపువర్గము వానిని బోర మాఱ్కొనెన్.

ఆంధ్ర చోళవరూథిను లట్లు విజయ
కాంక్ష నొండొంటిఁ దలపడి కడుభయంక
రంబుగాఁ బోర, యుద్ధవార్తలను జార
చక్షువులఁ గనుంగొను చాంధ్ర చక్రవర్తి.

రేలుఁ బవళ్ళును విజయపు
టాలాపనఁ జేయు చెక్కఁ డవసరమగు కా
ర్యాలకె సభఁ గూర్చుచు నిం
డోలగ మొకనాఁడు సేయుచుండెడి వేళన్.

ఒకచారుం డరుదెంచి మ్రొక్కె. "యధిపా, యుద్ధావనిఁ బెల్లు వే
డుకగా గెల్పు లభించె, దేవరకుఁ దోడ్తోఁ గమ్మఁ దా వ్రాసి సం
తకముఁ జేసి చమూవిభుఁడును భవత్సాన్నిధ్య మందుంచనా
కొక యాజ్ఞఁ దయసేయ లేఖఁ గొని నేనో దేవ, యేతెంచితిన్.

"ఇదిగో—ఉత్తర" మని తన
పదముల కడ నుంచ నృపుఁడు వైమాలపు స
మ్మద మొదవఁగ దానిం గొని
చదువుకొనియె నొకటిరెండు సారులు తనలోన్.

"నేనేమి పొరపాటు లేనియట్లుగ లేఖఁ
జదివితినే" యను సందియంబు
"నాకు నమ్మికపుట్ట నడచిన సేనాని
వెడఁగయ్యెనే" యను విస్మయంబు
"అతని వ్రాలగునా తథ్యముగ నిది,
కాకున్న నెవరి" దన్ కళవళంబు
"కొండొకఁ డెవఁ డెన్ని గుండెలతో నిట్లు
వ్రాయఁగల్గు" నటన్న రాజసమ్ము

"స్వామి కీగతి ద్రోహంబు సలిపి నట్టి
కుమతిఁ గూల్పక విడ" నన్న క్రోధ భరము
తనదు హృత్కంధి యందునఁ బెను దుపాను
రేప నొద్దియుఁ దోఁపక భూపుఁడుండ.

ఆకలతను గని సభ్యులు
"నేకారణమొక్కొ ఱేని నిట్టుల నత్యం
తాకులితుం జేసెడి" నని
వ్యాకులిత మనస్కులై మహావేగముతోన్.

రాజు దెసనుండి చూడ్కి మరల్పలేక
పోయి రవనిభర్తయుఁ గొంత ప్రొద్దు చేత
సత్వ రహితుఁడై యుండి యనంతరంబు
తిమ్మమంత్రికిఁ జూడ నందించెఁ గమ్మ.

అంతటఁ దిమ్మామాత్యుని
యంతికమున్ జేరెఁ దత్సభాగత జనదృ
క్సంతతి తల్లేఖాయ
స్కాంతాకృష్టాయసీయ కణకోటి యనన్.

ఆతిమ్మమంత్రి దానిని
జేతంగొని యందుఁగల విశేషములెల్లన్
జేతోగతముగఁ దానును
భూతల నాథుఁడును నయనముల నొండొరులతోన్.

ఏమని ముచ్చటించిరో ఒకించుకసే పెఱుఁగంగనేర మా
భూమిపమంత్రులాసభను "బొండని, యుండుఁ" డటంచుఁ
గాని, లే
దే "మఱలన్ సభాస్థలికి నిప్పుడ వత్తుము, కొంతజాలమా
నేమరుదెంచునంత" కనియేని వచింపకయే రయంబునన్.

లేచి నృపాలు రహస్యా
లోచనమందిరముఁ జొచ్చి లోనం గార్యా
లోచన కుపక్రమింప మ
హాచణమతి మంత్రితోడ నధిపుం డనియెన్.

"నాగమనీఁడు శౌర్యకలనాకలితుండయి ప్రాగుదగ్గణో
ద్యోగమునందు నాకు సయిదోడుగ నుండినవాఁడు పశ్చిమా
శాగిరి దాఁక దిగ్జయము సల్పిన జెట్టి యతండు ద్రోహియా
చీగతిఁ జేయనేర్చునని యెన్నఁడునైనఁ దలంచి యుంటిమే.

"అట్టివాఁడిట్టులయ్యె నియ్యాదనునందు
మనకుఁ గర్తవ్యమెద్ది యస్మత్పరాభ
వంబుఁ గాంక్షింత్రు మ్లేచ్ఛభూపతులు, వార
లిట్టి సంఘటనల మెత్తురే కదప్ప".

అని వాక్రుచ్చిన మంత్రిశేఖరుఁడు సుంతాలోచనం జేసి "మీ
రను వాక్యంబులు నిక్కువంబు లతఁ డత్యంతంబు భంగంబునొం
దినమేలౌ మనమెంత శీఘ్రముగ నన్నిచున్ బదభ్రష్టుఁ జే
సిన నంతేఁ జుమీ మే" లటన్నవిని యా శ్రీకృష్ణరాయండనున్.

"అప్పాజీ, మన దండనాయకులయం దవ్విశ్వనాథుండు మా
కెప్పాటన్ గడుఁ గూర్చుచుండు మును, దానిప్పట్టునన్
బూర్వపున్
జొప్పున్ వీడకయుండునో జనకునిన్ గూడంగ నూహించునో
చెప్పం డెట్టు లెఱుంగు"టన్న సచివశ్రేష్ఠుండు భూపాలుతోన్.

“విశ్వనాథుండు తనతండ్రి విధము నెఱింగి
యెట్లు వర్తించు నదిచూచి యేర్పరింత
మతని తెఱంగెల్ల నతఁడు బాల్యంబునంద
యోద్ధగా మంచి ప్రఖ్యాతి నొందినాఁడు.

“అట్టి యుత్సాహవంతు నత్యధిక సైన్య
సంయుతుని గాఁగఁ బంపుటో సంగరంబుఁ
జేయ మీ రైనఁ బోవుటో శ్రేయమగును
బురికిఁ దురికలచేఁ గీడు వొరయనట్లు.”

అనె, వారిర్వురుఁ జెచ్చెరఁ
జనుదెంచిరి సభకు నంత జనపాలుండి
ట్లనె, “సభ్యులార, వినుఁడీ
మన నాగమనీఁడు నేఁడు మాకిటువ్రాసెన్.

“నాగమనాయఁడంట రణనైపుణిఁ జోళమహావసుంధరన్
దాఁగొనెనంట, దాన నది తప్పక యాతనిదంట, ఇంచుకేన్
భాగము గూడ నాంధ్రజనపాలున కందునఁ బూజ్యమంట, తా
నీగతి నీతివృత్త మెట నెప్పుడు నెవ్వనియొద్ద నేర్చెనో.

“ఆతనికి మతి చెడియుండు నైన లేక
చేతఁ జిక్కిన రాజ్యము చేతఁ బొగరు
కండ్ల కెగదట్టి యుండునైనఁ గావలయును
వేఱ కత మెద్ది యుండఁగా వీలులేదు.

"వాని మతిచెడుటే నిజమైన లేఖఁ
దెచ్చిన యతండ మనకిప్డు తెల్పియుండు
నాతఁ డదిహొద్ది నుడువలే దండువలన
నేను బల్కిన రెండవదే నిజముగు.

"కండకావరమున ద్రోహకార్య మిట్లు
చేసినట్టి దురాత్ము నాజిం జయించి
బందిగా నైనఁ జంపి యాప్పాపిశిరముఁ
జిహ్వాముగ నైనఁ దేర నిశ్చితుఁడు వీరుఁ
డిందుఁ గలఁడేని నీఖడ్గ మందుకానుత."

అనియె నయ్యవసరమున నందు నుచిత
పీఠమునఁ గూరుచుండిన విశ్వనాథ
నాయనిం జూచి, "నీతండ్రి వ్రాయునట్టి
కమ్మ గొమ్మంద" మంచిచ్చెఁ దిమ్మమంత్రి.

ఇది స్వామిద్రోహము.

# నాయకమణి

'జనకుని ద్రోహకృత్య మవశంబగు భారము పైనిబడ్డరీ
తిని దలవంపుఁ గూర్పఁగ, "నిదే కొను మీపితలేఖ" నన్న శా
సన మవిలంఘ్యమై సచివు సన్నిధి కీడ్వఁగ సభ్యులందఱున్
గనుఁగొన విశ్వనాథుఁడును గైకొనె లేఖను లజ్జపైకొనన్.

'చిరకాలం బనపత్యదుఃఖజలరాశిన్ మున్గియుంటన్ నిరం
తరమున్ నోములుఁ బుణ్యకర్మములుఁ దీర్థక్షేత్ర సంసేవలున్
బరమంబై తగు భక్తిసల్పి ముదిమిన్ గాశీశు సేవించి త
ద్వరకారుణ్యముచేతఁ దన్గనిన యాతండ్రిన్ నిరోధించుటో.

'తన బాహాబలమున్ విశుద్ధగుణ విద్యావైభవంబుల్ మహో
ఘన తేజోయుత చారురూపమును లోకంబందు లేవంచుఁ ద
న్ననుఁగుంబిడ్డని పోల్కి మిన్నయగు నవ్యాజాను రాగంబునన్
గని సేనానిఁగఁ జేసినట్టి ధరణీనాథున్ నిరోధించుటో.

'ఒకఁడు తనకెట్టి కొఱఁత రాకుండునట్టు
లింట నెంతేని గౌరవ మిచ్చినాఁడు
ఒకఁడు తనకెట్టి కొఱఁత రాకుండునట్టు
రచ్చ నెంతేని గౌరవ మిచ్చినాఁడు.

'జన్మకుం గారణుండయి చదువులెల్లఁ
గూర్మిఁ బేర్మిఁ జెప్పించిన గురుఁడొకండు
స్థితికిఁ గారణుఁడయి మాతృదేశ సేవ
కొఱకు నవకాశమిచ్చిన గురుఁడొకండు.

'ఒకని పక్షాన నుండుట కొప్పుకొన్న
నృపునకుఁ దేశమునకు ద్రోహియని యందు
రొకని పక్షాన నుండుట కొప్పుకొన్న
ననుఁగుఁ దండ్రికి ద్రోహి వీఁడందు రకట'.

అని చింతించుచు నెమ్మన
ము నస్థిరపఱుచు కొనలేక మున్నెనుకలకుఁ
జను నూయెలవలె నాందో
ళనము పడుచు మఱల నిట్టులఁ దలఁచె మదిఁ.

'ఎన్నివిధాలఁ జూచినను నిర్వురుఁ బూజ్యులె నాకునైన మా
నాన్న యొనర్చినట్టి పని నల్వురు ఛీయను నట్టిచొట, నే
నిన్నరనాథుపక్షము వహింపక తండ్రిని జేరినన్ బ్రజల్
నన్నవివేకి యంచనరె నాకులమెల్లను నిందవొందదే.

'కానన్ జేనికరంబునన్ మెఱయు నాఖడ్గంబు నర్థించెదన్
నేనిప్పట్టున మాన్యపాలునకు నెంతే మోదమున్ గూర్తు, జే
పేనుండండ్రియు సంగరోన్ముఖులమై యెవ్వార మే మౌదుమో
కానీ, దైవము లేఁడె యార్తులకు రక్షంగూర్ప కే యుందునే'.

అని విశ్వనాథుఁ డెప్పుడు
తన మనమున యందు నిశ్చితముఁ జేసికొనెన్
జన్మపాలుని దెస మునుగల
ఘనమగు గౌరవము వృద్ధిఁగాఁ జొచ్చుటయున్.

'జనకుండు తేనికి జన్మభూమికిని ద్రో
హముఁ జేసెనే' యను నగడుపాటు
'అట్టి ద్రోహికిఁ బుత్రుఁడైనట్టి తన్నింక
నెవరు నమ్మరు' రను నింద్రటపాటు
'తనతండ్రి చేసిన తప్పునకై తన్ను
నృపుఁడే మనునొ'యను నేవపాటు
'లోకుల నోళ్ళలో నీకరణిని నాన
వలసివచ్చెనె' యను దలఁకుపాటు

తన మనంబు దహింప 'నేమనిన నేమి
వచ్చునో' తాను బల్కెడి పల్కులెల్ల
నెట్లు తేనికిఁ దోఁచునో యేమొ యనుచుఁ
గొంత చింతించి రాయల కంతననియె.

"నరవరశేఖరా, తెనుఁగునాట జనించితినంచు నందు దే
వరకుఁ గరంబుఁ గూర్చు నొకవాహినికిం బతినైనవాఁడు మ
ద్గురుఁడనుచున్ మతోద్ధరణకున్ నడుమున్ బిగియించి
మ్లేచ్ఛులన్
దురమునఁ గూల్చినాఁడన్న ని తోరపు సంతసమందియుండితిన్.

"నేఁడా సంతసమంతయుఁ
బోఁడిమిచెడెఁ దండ్రి ద్రోహమ్ముం గార్యమునన్
నాఁడట్లు తిరిగినాఁడను
నేఁడెటు మొగమెత్తి తిరుగనేర్తున్ దేవా.

"కావున నాకు యుక్తమగు కార్యము ద్రోహిని బట్టి తెచ్చియో
భూవర, మీపదాబ్జముల పొంతను నిల్పుటయొండె నాజి ని
ర్జీవితుఁ జేయుటొండె, విధిచేత విభిన్నమయేనిఁ బోరిలో
జీవము వాయుటొండె; నృపశేఖర, పల్కితి నిశ్చయంబుగన్.

"దీనికిం దామొడంబడరేని మేనఁ
బ్రాణముల నాకు నిల్పఁగారాదు, మీఁద
స్వామిచిత్తము మఱి నాదుభాగ్య" మంచుఁ
బల్కి సవిధస్థుఁడయి నిల్చెఁ బ్రతిమవోలె.

ఆతని దేశభక్తియును నాతని ధర్మపథానువర్తనం
బాతని రాజభక్తియును నాతని నిర్మలచిత్తవర్తనం
బాతని కార్యదీక్షయును నాతని వీరవచఃపరంపరల్
భూతలనాథు క్రోధమును బోనడఁచెన్ సభయుబ్రమందఁగన్.

"తెలుఁగు మాగాణము వెలిగించఁ గలిగెడు
నట్టి దివ్యాండితం" డనెడివారుఁ
"తెలుఁగు వారలకెల్ల దేశభక్తిని దిద్దు
నట్టి యధ్యాపకుం" డనెడి వారుఁ

"తెలుఁగు జోదులకెల్లఁ దలమానికంబుగా
నగ్గ్వాఁడీ యువవీరుఁ" డనెడివారుఁ
"తెలుఁగుఁ దల్లులకెల్లఁ గలుగన్ వలయుఁగదా
అర్భకు లిట్టివా" రనెడివారుఁ

"తెలుఁగు శౌర్యంబుఁ దెలుఁగువారల యనూన
రాజభక్తియుఁ దెలుఁగుమర్యాద లెల్లఁ
గలిగి మూర్తీభవించిన తెలుఁగుఁదనము
యన నితఁడు తేజరిల్లెడు" ననెడివారు.

కొలువెల్ల నివ్విధంబున
"బళి" యని యవ్వీరు రాజభక్తిం బొగడెన్
దెలుఁగు నృపాలుండును లో
నలరి సభాసదులు వినఁగ నంతట ననియెన్.

"ఏయది యుక్తమో మఱియు నేది యయుక్తము
నిర్ణయింపఁగాఁ
బ్రాయముగాదు ముఖ్యమొకబాలుఁడు నేఁడిటు తండ్రిసేయున
న్యాయముఁ దానెదుర్కొనుటకై దృఢనిశ్చితుఁడయ్యె వీనికిన్
శ్రీయును నాయువున్ జయముఁ జేకుఱుఁగావుత శాశ్వతంబు
గన్.

"మున్ను జిత్రాంగదాసూతి మోహరమునఁ
దండ్రి నెదిరించి తన రాచతనముఁ జూపె
నేఁడు విశ్వనాథుఁడు పితతోడ నాహ
వమున కీకొని తన రాజభక్తిఁ జూపె.

"ప్రాణసఖుఁడు గాని బంధుండు గానిమిత్రి
గురుఁడు గాని పోషకుండు గాని
తగవు దప్పి చేయఁ దగనట్టి పనిసేయ
నోర్వదాంధ్రజాతి యొక్కపుడును."

అని కొండాడి మనోజ్ఞరత్నఖచితంబౌ ఖడ్గమున్ విశ్వనా
థునిహ స్తంబుల నుంచె సభ్యులును దోడ్తోహస్త తాళధ్వనుల్
మిన్నుముట్టఁగ బచరించి రానృపు కృపాలీలేక్షణ ప్రాప్తిఁబొం
దిన వీరాగ్రణి విశ్వనాథుఁడుఁగడున్ దేజంబుతో నొప్పఁగన్.

వేడ్క రాయలు వాని దీవించి వలయు
సైన్యమును దోడుగానిచ్చి సాగ నంప
విశ్వనాథుండు మిగుల నుద్వేగమునను
బురములోనుండి కలనికిఁ బోవునెడల.

'వీఁడఁటే నాగమనీఁడు గూరిచిన జా
త్యపవాదమును మాన్పునట్టి ఘనుఁడు"
'వీఁడఁటే యెన్న నుర్వీశుసభం దండ్రిఁ
బట్టి తెచ్చెదనన్న గట్టి బంటు"
'వీఁడఁటే తనమాత వీరప్రసవఁ జేయు
సంకల్పమును బూను సాహసుండు"
''వీఁడఁటే కొలువు నివ్వెఱఁగునఁ జూడఁగా
నధిపుచే మన్నన లందువాఁడు"

“వీనిఁగనినట్టి భూమియా వీరభూమి”
“వీని పత్నియు నిజముగా వీరపత్ని”
యనుచు సౌధగవాక్షంబు లందు నుండి
పురపురంధ్రులు వానిని బొగడినారు.

అట్లు పురజనులెల్లను నత్యుదగ్ర
కుతుకమున నిచ్చునట్టి వీడ్కోలువడసి
స్వామిభక్తిఁ గన్పఱచెడి సంభ్రమమునఁ
దండ్రిపై విశ్వనాథుండు దాడి వెడలె.

విశ్వనాథుఁడు సైన్యవితతి మున్ నడువంగఁ
దనతండ్రిదగు రాజధానిఁ గదిసి
బలముల నప్పురివరమున కించుక
దవ్వుల విడియించి తాను దనదు
వెంట వేలొక సైన్యవిభునిఁ దోడ్కొని తన
జనకుని నిక్కంపు మనమెఱుంగ
నతనిపాలికిఁ బోవ నతఁడును వారలఁ
దనవైపు ద్రిప్పుకో ననువగునని

వారలిర్వురతోడ సంభాషణంబు
సేయు వేడుక హృత్సీమఁ జెన్నుమీఱ
“మిమ్ముఁ గన్గొనుటకు సమ్మదమ్ముగఁ గల్గె
నచటివార్తలఁ జెప్పుఁడీ” యన్న సుతుఁడు.

“జనకా, వార్తల కేమి యెల్లర కలన్ సౌఖ్యంబ; శ్రీకృష్ణ రా
యనృపాలుండు త్వదీయ లేఖఁ గని యత్యంతాగ్రహోదగ్రుఁడై
కనులన్ నిప్పులు రాల్చె నేటికయినన్ గారాలు మిర్యాలు నూ
ఱును మీమీఁద న టేలఁ జేసితిరి మీరున్ రాజ్యమాసించియూ.

“ఎందఱు రాజులేల్గిరి మహీశ్వరులౌటనె కీర్తిగల్గనే
కొందఱికైన? వారిగుణకోటిగదా భువిఁ గీర్తిఁ దెచ్చు; సం
క్రందసూతిచేఁ దెగిన కర్ణుఁడు రాజగుటన్ యశస్సునున్
బొందెనె? రాజభక్తిగద పూజ్యునిగా నొనరించె నాతనిన్.

“జనపతి సౌఖ్యమే తనకు సౌఖ్యమటంచును మన్మసిద్ధి భూ
పునకయి ప్రాణమున్ దృణమువోలె రణస్థలి నొడ్డియాంధ్రభూ
జనులకు మార్గదర్శియయి సన్నుతి కెక్కినవాఁడు ఖడ్గతి
క్కన యతఁడెచ్చటన్ బ్రభుతఁ గాంచెను శాశ్వతకీర్తిఁ
గాంచఁగన్.

“ఇట్లుదాహరణంబు లింకెన్నియేని
గలవు పౌరాణిక చరిత్ర కథలయందు
వాని మీకడఁ జెప్పుట బ్రహ్మయంత
వాని ముందఱ బుక్కులఁ బఠనసేఁత.

“కావున మీపదంబులకు గాటపుభక్తిని మ్రొక్కి నేను దం
డ్రీ, వచియించు విన్నపము రెండిటికిం జెడకుండ నాంధ్ర భూ
మీవిభుఁ జేరి యాతనికి మెప్పుగ మీకొనినట్టి రాజ్యమున్
గైవసముం బొనర్చి మనగాఁదగుఁ బూర్వము మన్నరీతిగన్.

"అట్లు గాదేని మీయుత్తమాంగమైన
మిమ్ము బంధించియైనను దెమ్మటంచు
నాకు రాజాజ్ఞ, కాన వందనముఁ జేతు
నాంధ్ర రాజభక్తికి మచ్చనలము వలదు"

అని ప్రణమిల్లిన నాతనిఁ
గని నాగమనీఁడు నించుక యనాదర సూ
చనగా నగి యిట్లనె నా
తని మనమును ద్రిప్పు పట్టుదల గలవాఁడై

"తనయా, రాజ్యము వీరభోజ్యమగుఁగాదా? దానిఁబోనిమ్ము నీ
కని రాజ్యంబు గడించినాఁడ నిఁకఁ జేయంజాలు నిన్నిన్నగా
జనుగా, నీవును నాయనంతరమునన్ జోళాధినాథుండవై
జనపాలత్వమునొంది కీర్తిఁ గనుమీ శశ్వత్ప్రజాపాలనన్.

"పుత్ర, నీమీఁది వాత్సల్యమునన గాక
నేను బెలుకాంక్ష నిదిసేయఁ గాన నీవు
యౌవరాజ్యాభిషిక్తుండవై మదీయ
చోళసామ్రాజ్యమున నుండఁబోలు నింక."

నావిని నందనుఁడును, "పని
తావిత్తంబులకుఁ దగిలి తనమతముం బో
ద్రోవఁ జనునె? రాజ్యార్థము
దేవరపై ద్రోహబుద్ధి తెలుఁగట్టిదకా.

"బొగ్గులకు ఫలవృక్షముల్ బొందుచునట్లు
నాలమందలఁ జెప్పులకయి వధించు
వడువునన్ దుచ్ఛమగు రాజ్యపదవికొఱకు
రాజభక్తినివీడఁ గర్జంబుగాదు.

"ఇట్టియాసలనన్ను మోహితునిఁజేయ
వలవదిఁక మీకు రాయలవారి చిత్త
మునకు నచ్చెడిభంగిని బోవుటొండె,
సుతునితోఁ బోరుటొండె, లేదితరమొద్ది."

అనినన్ నాగమనీఁడు వానికను, "వత్సా, బాల్యచాపల్యము
న్ననిదే బంధుల నార్యులన్ గురుల నన్యాయంబుగాఁజంపి పాం
డునృపాలాత్మజు లర్ధరాజ్యమునకున్ క్షోణీతలంబెల్ల లోఁ
గొన నద్దానిని ధర్మమంచనిరి లోకుల్, వాగునిర్ణేతలా?

"సకలధర్మంబులును నిట్టు లకటవికట
ముగనె యుండు ధర్మాధర్మములను నొక్క
ఋంపఁగా వీలుగాదందు రెంతవారి
కపుర, మనకలవియె నిర్ణయంబుసేయ?

"కావున ధర్మచింతనమె కార్యమనన్ జనదయ్యా, జీవితం
బేవిధి సౌఖ్యవంతమగు నేర్పడఁజూచి తదన్యథా వృథా
జీవితయాత్ర సల్పక యశేషసుఖంబులు గల్గునట్లు చే
తోవిధిఁ జేత లెన్న, సుఖదూరుఁడవౌచు మెలంగఁబోకుమీ."

అనువాక్యంత త్రివిశ్వనాథు హృదయం బావంతయుఁ మార్ప్రజా లనీతిఁ విశదంబుగాఁ దెలిసి కాలఁ దాడితం బైన భీషణ సర్పంబునకట్లు పెల్లుబుకురోషం బేపుమీఱంగ న జ్జనకుం డాత్మజుఁజూచి, "మూర్ఖతతికిఁ సతూన్నక్తలింపౌనోః.

"తుచ్ఛహృదయా, నీచలెను జీవచ్ఛనంబ
నగుట కిచ్ఛగింపనురి, రాజ్యంపుభోగ
ముల ననుభవింతుఁ బరిపూర్ణముగను, నీకుఁ
బ్రతుకఁదలఁ పేనిఁ దిరిగిపో వచ్చినట్ల"

అనవిని విశ్వనాథుఁడను నాతనికిఁ, "భవదీయరాజ్యకాంక్షను విడనాడఁజాలకిటు కయ్యముఁ దెచ్చుచు నుంటిరింక నె మ్మనమున శంకయేల, శితమార్గణ జర్జరితాంగకంబులఁ ఘనరుధిర ప్రవాహములఁ గాక వివాదము దీఱదెట్లునుఁ."

అని విశ్వనాథనాయకుఁ
డును దోఁజను దెంచి నట్టిఁ తును దమ సైన్యం
బు నెలవునకుఁ జేరిరి మఱు
దినమే కయ్యంపుఁ బ్రథమదినమగు ననుచుఁ.

దురము బెట్టిదముగ రేఁగె నిరుబలముల
కందు ధర్మము కడకు జయంబుఁగాంచె
సుతున కసువులతోఁ జిక్కెఁ బిత, యతనికి
వచ్చునో, లేదో బుద్ధి యప్పటికి నైన.

పితరు బంధించి తద్వృత్తాంతమును గృష్ణ
దేవరాయలకును దెలియఁజేసి
తా, నవాక్రమిత భూతల మరాజకముగా
కుండఁ దంజావూర నుండె నచట
రాయలు సంతోషతోయనిధిం దేలి
కవిమంత్రి బృంద సంకలితుఁ డగుచు
నాతంజపురి కమందానందమున నేఁగి
యొకశుభదినమున నొప్పుమిగులఁ

పెద్దకొల్వుండె నచటికి వేడ్కఁజూడ
వచ్చినట్టి యనేకులౌ ప్రజలు వినఁగ
నాంధ్ర సమ్రాట్టు గళమెత్తి యతిగభీర
వాక్కులను గ్రిందిరీతి నుపన్యసించె.

"సభ్యులారా, ఆంధ్రశౌర్యాగ్ని నెవ్వఁడు
ప్రకటితంబుగఁ జేసె బాహుశక్తి
నెవ్వఁడు దేశైకహిత కాంక్షియై తాన
దొరకొనెఁ దనతండ్రి తోడఁ బోరఁ
జిన్నవాఁడయ్యుఁ బేరెన్నికఁగని యెవ్వఁ
డాదర్శమూర్తియై యతిశయిల్లె
నెవ్వని చరితమీ యిలపయి నాచంద్ర
తారార్కముగ నుండఁదగిన యట్టి

దట్టి విశ్వనాథుండు చోళావనీశుఁ
డీదినమునుండి, వీరారెల్లరితనిఁ గొల్చి
మనుఁ" డటంచును దనచేతి మణికిరీట
ముంచె నాతని తలపయి నొప్పమీఱ.

అంత మినుముట్టె సభ్యుల హర్షకలక
లములు, కవితాపితామహ లక్షితుండు
పెద్దనార్యుండు సభ్యుల వివిధ హర్ష
సాధువాదంబుల నడుమఁ జయ్యలేచి.

"జయమగుఁగావుత సంతతంబును రాజ
భక్తియుతుఁడు నూత్నపార్థివునకు
శివముగావుత మాంధ్రభువి కీర్తిపెంచిన
మా విశ్వనాధనామక నృపునకు
భద్రంబుగావుతఁ బ్రతిదినంబును దేశ
భక్తిమహద్గుణోద్భాసితునకుఁ
గల్యాణమగుఁ గాతఁ దుల్యసంభావితా
త్మీయాన్యజన వితతి ప్రతతికి

మంగళంబగుఁ గావుత మాకిశోర
వీరతరుణార్కునకు నెల్లవేళలందు
భావుకంబగుఁ గావుత దైవభక్తి
తత్పరుఁడు విశ్వనాధ భూతలపతికిని.

"తనప్రజాశ్రేయమే తన శ్రేయమని యెంచు
రాజులు వెల్గుత రాయలవలెఁ
దమలోనఁ దాము సంతతమును గలహించు
వారలు వగచుతఁ బాండ్యులవలె
విభజించి పాలించు పృథ్వీశులెల్లరు
శూన్యరాజ్యులగుతఁ జోళునివలె
విభునకు ద్రోహులౌ వెడఁగులు సతము నిం
దితులౌత నాగమనీని వోలె

రాజభక్తిని జెన్నొందు ప్రజలు జగతి
విశ్వనాథునివలె లోకవిశ్రుతమగు
ఖ్యాతిఁ గాంచుత నాతారకార్కముగను
స్వస్తి యగుఁగాత మేదినీప్రజలకెల్ల.

అని యాశీస్సుల నాశుపద్యములుగా నాళొల్వునంబల్కె, రాయనృపాలుండును, "జంద్రశేఖరుఁడు పాండ్యాధీశుఁడీపై" నటంచును "దత్సోదరులాతనిం గలసి సంతోషంబుగా నుందు" రంచును బల్కెఁ దన నైజ ధీరసువచస్సుల్ పెల్లు శోభిల్లఁగన్.

అన్యోన్య వైరంబు లాదికారణముగా
గతరాజ్యుఁడయి బిట్టు గాసి నొంది
రాయలవారి శరణుఁ జొచ్చి నాగమ
నీనితోఁగూడ యుద్ధాన కరిగి

గెలిచి యాతఁడు పోటఁ జిక్కినఁ జోళుని
　　జోడుత బందిలోఁ గొనుఁ జెంత
విశ్వనాథునిచేత విడిపింపఁబడి నేఁడు
　　రాయలు కృపఁ జేసి రాజ్యపదవి
నొందెఁ జంద్రశేఖరపాండ్యుఁ డుర్వి నరుల
కెల్లరకుఁ దొలిపుట్టున నట్టిచేత
లాచరించిరి వానికి ననుగుణమగు
ఫలితములఁ బొందకుండంగ నలవియగునె.

“రాయలు విశ్వనాథుని పరాక్రమముఁ గొనియాడి కోరుమోయీ, యొక కోర్కి” యన్న నతఁడించుక యోచనఁ జేసి, “దేవ, మా నాయనగారి దోసముల నాకయి తాము క్షమించి బంధితుఁ జేయక యుండఁగోరెదను; నిందితుఁడిప్పటికే యతండిలన్.”

అనిన రాయలు సమ్మోద మంది యతని
పితను బంధముక్తునిఁ జేసి విడిచిపుచ్చె
నుత్తముల కోప మొకక్షణ ముండునెడి
యార్యవచనంబు వమ్మగునా ధరిత్రి.

మున్న ధర్మశత్రు సుయోధన భూమిపాలుఁ
గొలిచి కర్ణుఁడు రణభూమిఁ గూలె నిపుడు
ధార్మికునిఁ గృష్ణ మేదినీధవునిఁ గొలిచి
విశ్వనాథుఁడు చోళభూవిభుత నొందె.

ఆంధ్రవీరచరిత్రమునందు స్వర్ణ
వర్ణములఁ జెక్కఁబడి తెల్గుభాషపృథ్వి
నుండునంతకు మాసిపోకుండునట్టి
దివ్యదినముగా నయ్యది తేజరిల్లు.

ఇది ధర్మపాలనము.

మోహన్ ప్రింటింగ్ వర్క్సు. నెల్లూరు.

For Copies apply to:-

SRI P. L. KRISHNA SARMA

PAKALA B. O

Via Woollapalem,        NELLORE. Dt.